క్లుప్తంగా

సాక్షి గణపతికి విశేష పూజలు


సాక్షి గణపతి

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల మహాక్షేత్రంలో లోకకల్యాణార్థమై బుధవారం సాయంత్రం సాక్షి గణపతి స్వామికి అభిషేకం, ఆలయ ప్రాంగణంలోని జ్వాలా వీరభద్ర స్వామికి విశేష పూజలు నిర్వహించారు. సాక్షి గణపతి స్వామికి పంచామృతాలతోను, ఫలోదకాలతోను, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధ జలంతో అభిషేకం చేసి విశేష పుష్పార్చన, నివేదన కార్యక్రమాలను చేపట్టారు. అలాగే జ్వాలా వీరభద్రస్వామివారికి అభిషేకం, విశేష పుష్పార్చన జరిపించారు.

విగ్రహ ప్రతిష్ట పూజలు ప్రారంభం

కొత్తపల్లి: మండల పరిధిలోని బట్టువారిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన సుంకులా పరమేశ్వరి, పోతురాజు సహిత నాభిశిల విగ్రహప్రతిష్ట పూజలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు బుధవారం గణపతి పూజ, పుణ్యాహవాచనం, యాగశాలప్రవేశం, పంచగవ్యప్రాసన, ఋత్విక్‌కరణం, కంకణధారణ, అఖండ ప్రజ్వలన, ప్రధాన కలశ స్థాపన, సర్వదేవతా ఆవాహనం, యంత్రపూజ, నైవేద్యం యంత్రప్రతిష్ట నీరాజనం కార్యక్రమాలను వేదపండితులు నిర్వహించారు.

విద్యార్థులతో యోగా చేయించాలి

పాములపాడు: పాఠశాలల్లో ప్రతి రోజు ఒక గంట విద్యార్థుల చేత యోగా చేయించాలని తహసీల్దార్ సుభద్రమ్మ సూచించారు. బుధవారం స్థానిక ఏఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులతో కలిసి యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో ఎంఈఓ సుభాషిణీ దేవి, లింగాల హెచ్ఎం గోపాల్, మండల కో ఆర్డినేటర్ రాజశేఖర్, ఏపీ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, యోగా గురువు శివప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్లు, మండల రీసోర్స్ పర్సన్స్, ఉపాధ్యాయ సిబ్బంది, హెచ్‌డబ్ల్యూటలు పాల్గొన్నారు.

నేడు మొక్కలు నాటండి

వెలుగోడు: పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక ఏపీ మోడల్ స్కూల్, కేజీబీవీల్లో గురువారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. వనం మనం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయా పాఠశాలల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

మొక్కలు నాటి సంరక్షించండి

పగిద్యాల: మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల వద్ద మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీడీఓ సుమిత్రమ్మ పంచాయతీ కార్యదర్శులను బుధవారం ఆదేశించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం ప్రతి గ్రామ పంచాయతీలో 200 మొక్కలు నాటాలన్నారు.

మహిళ ఆత్మహత్య

బండి ఆత్మకూరు: మండల పరిధిలోని పార్నపల్లి గ్రామంలో మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం చోటుచేసుకుంది. ఎస్ఐ జగన్‌మోహన్ తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన కైప వరలక్ష్మి (45) పదిహేనేళ్లుగా మానసిక వ్యాధితో బాధపడుతోంది. డాక్టర్లకు చూపించినా వ్యాధి నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది మంగళవారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తల్లి పబ్బతి లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

కొక్కెరంచలో కార్డెన్ సెర్చ్


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కొత్తపల్లి: మండల పరిధిలోని కొక్కెరంచ గ్రామంలో బుధవారం ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్‌కుమార్ రెడ్డి, ఎస్ఐలు జయశేఖర్, సురేష్ కార్డెన్ సెర్చ్ చేపట్టారు. ఈడిగ శ్రీనివాసగౌడ్ నుంచి 60 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

శ్రీశైలంలో..

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల మహాక్షేత్రంలో పోలీసులు కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. బుధవారం ఉదయం శ్రీశైలం అటవీశాఖ, పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. శ్రీశైలంలోని మేకలబండ, మాణిక్యమ్మసెల తదితర ప్రదేశాలలో ఇంటింటికి వెళ్లి తనిఖీలు నిర్వహించారు. శ్రీశైలంలో మద్యం, నాటుసారా నివారించడం కోసం తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో శ్రీశైలం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.ప్రసాదరావు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మదన్ కుమార్ పాల్గొన్నారు.

ఎస్సీ బాలికల హాస్టల్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

జూపాడుబంగ్లా: స్థానిక ఎస్సీ బాలికల హాస్టల్‌లో ప్రవేశానికి ఆసక్తి ఉన్న విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని వార్డెన్ ఉమాదేవి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ హాస్టల్‌లో ఐదు నుంచి పదో తరగతి వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ, ఓసీ విద్యార్థినులకు సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు.

సూపర్‌సిక్స్‌తో ప్రజలకు బాబు వెన్నుపోటు

- ఏడాదైనా ఒక్క పథకం కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు
- ఎప్పుడు ఎన్నికలొచ్చినా వైఎస్సార్‌సీపీదే విజయం
- వెన్నుపోటు నిరసన దినంలో వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి


ఆత్మకూరు గౌడ్ సెంటర్‌లో ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి


డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే శిల్పా తదితరులు


ర్యాలీలో పాల్గొన్న పార్టీ కార్యకర్తలు


బాబు పాలనపై ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం నాయకురాళ్లు

ఆత్మకూరు: సూపర్‌సిక్స్ పథకాలంటూ ఎన్నికల ముందు హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత చంద్రబాబు నాయుడు ప్రజలకు వెన్నుపోటు పొడిచారని వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాదైన సందర్భంగా ఒక్క హామీ కూడా అమలు చేయకపోవడంతో బుధవారం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం పేరుతో ఆత్మకూరులో నిరసన చేపట్టారు. శ్రీశైలం నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. కొత్త బస్టాండు, గౌడ్ సెంటర్, పాత బస్టాండు మీదుగా ర్యాలీ తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుంది. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ మనోహర్‌కు వినతి పత్రం అందజేశారు. అంతకుముందు గౌడ్ సెంటర్‌లో ర్యాలీని ఉద్దేశించి శిల్పా చక్రపాణిరెడ్డి మాట్లాడారు. సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేస్తానని చెప్పిన సీఎం చంద్రబాబునాయుడు.. పింఛన్లు తప్పా మరే పథకాన్ని అమలు చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉచిత బస్సులో ప్రయాణించొచ్చని భావించిన మహిళల ఆశలపై చంద్రబాబు నీళ్లు చల్లారన్నారు. తల్లికి వందనం అంటూ మహిళలను, అన్నదాత సుఖీభవ పేరుతో రైతులను, నిరుద్యోగ భృతి అంటూ నిరుద్యోగులను నమ్మించి ఓట్లు వేయించుకుని అధికారం చేపట్టిన తర్వాత వెన్నుపోటు పొడిచారన్నారు. పాలన గాడి తప్పడంతో రాష్ట్రంలో బియ్యం, ఇసుక మాఫియా పెరిగిపోయిందన్నారు. ప్రశ్నించిన వారిపై దౌర్జన్యాలకు పాల్పడుతూ, అక్రమ కేసులు బనాయిస్తూ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

మేము చేసిన అభివృద్ధి కనిపించదా

వైఎస్సార్‌సీపీ హయాంలో తాను ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ప్రస్తుత ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డికి కనిపించడం లేదంటూ శిల్పా చక్రపాణిరెడ్డి విమర్శించారు. ఆత్మకూరులో ఆర్టీసీ బస్టాండు, హెల్త్ సెంటర్, హాస్పిటల్, గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాలు, హెల్త్ సెంటర్‌లు, గోడౌన్‌ల నిర్మాణాలు కనిపించకపోవడం సిగ్గుచేటన్నారు. ఆత్మకూరులో శ్మశానానికి రూ.4 కోట్ల విలువ చేసే జగద్గురు పీఠాధిపతులకు చెందిన భూములను ఇచ్చామన్నారు. మద్యం, బెల్ట్‌షాపులు, రేషన్ బియ్యం అమ్మకాలపై పర్సెంటేజీలు తీసుకునే పనిలో బిజీగా ఉన్న ఎమ్మెల్యేకు ఇవన్నీ ఎలా కనిపిస్తాయని ఎద్దేవా చేశారు. నిరసన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకులు శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, పట్టణ, మండల అధ్యక్షులు సయ్యద్‌మీర్, రాజమోహన్‌రెడ్డి, అహ్మద్‌హుసేన్, కుందూరు శివారెడ్డి, వెంకటస్వామిగౌడ్, మొమిన్‌మున్సీర్‌బాషా, విజయ్, విజయ్‌చౌదరి, నాగరాజు, దర్గమ్మ, పార్వతి, మహానంది మండల అధ్యక్షులు మహేశ్వర్‌రెడ్డి, శ్రీశైలం, సున్నిపెంట అధ్యక్షులు రజాక్, వెంకటరెడ్డి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు సుజాతమ్మ, నాయకులు శివశంకర్‌నాయుడు, దేశం తిరుపంరెడ్డి, ఇలియాజ్, షఫీవున్, కమలమ్మ, మరియమ్మ, బోయ లచ్చమ్మ, పార్వతి, అంజాద్ ఆలీ, సురేష్, సుల్తాన్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.


పాత బస్టాండ్ వైపు నుంచి రెవెన్యూ కార్యాలయానికి ర్యాలీగా వెళ్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

వెన్నుపోటు ప్రభుత్వాన్ని సాగనంపుదాం

- ఏడాదైనా సూపర్ సిక్స్ పథకాల అతీగతీ లేదు
- వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దారా సుధీర్


పటేల్ సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతున్న డాక్టర్ దారా సుధీర్

నందికొట్కూరు: ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వెన్నుపోటు ప్రభుత్వాన్ని సాగనంపేందుకు సిద్ధంగా ఉండాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దారా సుధీర్ పార్టీ శ్రేణులకు, ప్రజలకు సూచించారు. ఇబ్బడి ముబ్బడిగా హామీలిచ్చి అధికారం చేపట్టిన తర్వాత వాటిని అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచిన కూటమి ప్రభుత్వంపై వెన్నుపోటు దినం పేరుతో బుధవారం నందికొట్కూరులో నిరసన ర్యాలీ నిర్వహించారు. ముందుగా పాత బస్టాండ్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ నుంచి పటేల్ సెంటర్, అంబేడ్కర్, పొట్టి శ్రీరాములు విగ్రహాల మీదుగా రెవెన్యూ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. పటేల్ సెంటర్‌లో ర్యాలీని ఉద్దేశించి దారు సుధీర్ ప్రసంగించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిన చరిత్ర చంద్రబాబుకే దక్కిందన్నారు. ప్రజల సంక్షేమానికి రూపాయి కూడా ఇవ్వకుండా ఏడాదిలోనే రూ.లక్ష ముప్పై వేల కోట్లు దేనికి ఖర్చు చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన కొనసాగిస్తూ తమ పార్టీ నాయకులను, కార్యకర్తలను కూటమి ప్రభుత్వం అనేక రకాలుగా హింసలకు గురి చేస్తుందన్నారు. అయినా భయపడే ప్రసక్తే లేదన్నారు. తమ కార్యకర్తలకు అన్యాయం జరిగితే జగనన్న, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, తాను ఊరుకునేది లేదన్నారు. కూటమి ప్రభుత్వంపై అన్ని వర్గాలకు విసుగొచ్చిందని, ఎప్పుడు ఎన్నికలొచ్చినా మళ్లీ వైఎస్సార్‌సీపీదే విజయమని, జగనన్న సీఎం అవడం ఖాయమని చెప్పారు. అనంతరం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని కోరుతూ డిప్యూటీ తహసీల్దార్ సోమేశ్వరిదేవికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు మన్సూర్, జెడ్పీటీసీలు జగదీశ్వరరెడ్డి, సోమల సుధాకర్‌రెడ్డి, కౌన్సిలరు నాయబ్, నాయకులు పుల్యాల నాగిరెడ్డి, శివరామకృష్ణారెడ్డి, తిరుమలరెడ్డి, రమేష్‌నాయుడు, అశోక్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, యాట ఓబులేసు, అక్తర్‌బాషా, విజయకుమార్, లోకేష్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, అబుబక్కర్, బంగారు, శివ, మాధురి, సులోచనమ్మ, మల్లయ్య, ఉపేంద్రారెడ్డి, శివన్న, మాబాషా, మహమ్మద్ గౌస్, రఘునాథరెడ్డి, నారాయణరెడ్డి, రామసుబ్బారెడ్డి, నాగభూషణరెడ్డి, సర్వేశ్వరరెడ్డి పాల్గొన్నారు.


రెవెన్యూ కార్యాలయం వద్ద డీటీకి వినతి పత్రం అందజేస్తున్న డాక్టర్ దారా సుధీర్

ప్రజలపై భారం మోపొద్దు


మాట్లాడుతున్న సీపీఎం పట్టణ కార్యదర్శి ఎ.రణధీర్

ఆత్మకూరు: ప్రజలపై పన్నులు, చార్జీల భారం మోపొద్దని సీపీఎం పట్టణ కార్యదర్శి ఎ.రణధీర్, శాఖ కార్యదర్శి ఎ.సురేంద్ర కూటమి ప్రభుత్వాన్ని కోరారు. సుదర్శనవర్మ భవన్‌లో బుధవారం పార్టీ శాఖ సమావేశాన్ని పట్టణ నాయకులు జి.నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమాన్ని అమలు చేయకపోగా పన్నుల భారాలు మోపి సామాన్యుల నడ్డి విరుస్తోందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు కిరణ్, తుమ్మలూరు శివకుమార్, నూర్‌అహ్మద్, హుసేన్ బాషా, రఫీ, రైట్ బాషా, ఉసేనాలం, శేషయ్య, అబ్దుల్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడి మృతి


పెద్ద రామ సుబ్బారెడ్డి (ఫైల్)

బండి ఆత్మకూరు: మండల పరిధిలోని ఈర్నపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, మాజీ వీఆర్ఓ పిట్టం పెద్ద రామసుబ్బారెడ్డి (99) మృతి చెందారు. వృద్ధాప్య సమస్యలతో బాధ పడుతూ నంద్యాలలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మంగళవారం రాత్రి మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న శ్రీశైలం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చక్రపాణి రెడ్డి.. రామసుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించారు.

ఉచిత వైద్య శిబిరం

బండి ఆత్మకూరు: మండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామంలో బుధవారం డాక్టర్ ఎన్.పెద్ద స్వామి శెట్టి, సుభద్రా దేవి పబ్లిక్ చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత కంటి, డయాబెటిక్ వ్యాధుల పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ జి.రామకృష్ణా రెడ్డి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో కంటి వైద్యులు లక్ష్మయ్య, ఉదయ శంకర్, రాం ప్రసాద్, సుంకి రెడ్డి, మొలక మధు, కృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్తం

● యోగాతో ఆరోగ్యం పదిలం

జూపాడుబంగ్లా: యోగా చేయటం వల్ల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఎంఈఓ-1 చిన్నమద్దిలేటి, వ్యాయామ ఉపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు తెలిపారు. మోడల్‌స్కూల్‌లో బుధవారం యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రోజు గంట పాటు యోగాసనాలు వేయడం వల్ల ఎలాంటి రోగాలు దరిచేరవన్నారు.

● మెనూ ప్రకారం భోజనం వండిపెట్టాలి

జూపాడుబంగ్లా: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని ఎంఈఓ-1 చిన్నమద్దిలేటి, ఎంఈఓ-2 శ్రీనివాసులు తెలిపారు.బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ మెనూ ప్రకారం నాణ్యమైన ఆకుకూరలు, గుడ్డుకర్రీ,ఉడకబెట్టిన గుడ్డు, చిక్కీలను అందజేయాలన్నారు. నిబంధనలు పాటించకపోతే ఉపేక్షించేదిలేదనిహెచ్చరించారు.

● వృద్ధులకు రేషన్ డోర్ డెలివరీ

వెలుగోడు: 65 ఏళ్లు పైబడిన కార్డుదారులకు, వికలాంగులకు రేషన్ డోర్ డెలివరీ చేయాలని తహసీల్దార్ శ్రీనివాసగౌడు సూచించారు. బుధవారం రేషన్ డీలర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. లబ్ధిదారులకు ప్రతి నెలా 1 నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8:00 నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు, సాయంత్రం 4:00 నుంచి రాత్రి 8:00 గంటల వరకు సరుకులు అందజేయాలన్నారు. వృద్ధులు, వికలాంగులకు మధ్యాహ్నం ఇంటి వద్దకే వెళ్లి రేషన్ అందించి నోట్ బుక్‌లో నమోదు చేసుకోవాలన్నారు. చౌక దుకాణాల వద్ద నోటీస్ బోర్డులు ఏర్పాటు చేసి స్టాక్ వివరాలు, ధరల పట్టిక, పంపిణీ వేళలు ప్రదర్శించాలన్నారు.

● క్షయవ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

ఆత్మకూరు: క్షయవ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టీబీ సూపర్‌వైజర్ రవికుమార్ సూచించారు. బుధవారం కృష్ణాపురం గ్రామంలో టీబీ ముక్త్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, జ్వరంతోపాటు గళ్లలో తెమడ, రక్తం పడడం, ఛాతిలో నొప్పి, ఆయాసం, శ్వాస ఆడకపోవడం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, శరీరంలో ఇతర భాగాల్లో వాపు, కణితలు ఉన్న వారు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో గళ్ల పరీక్ష చేయించుకోవాలన్నారు. క్షయవ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయితే డాక్టర్లు ఇచ్చే మందులు క్రమం తప్పకుండా వాడి నయం చేసుకోవాలన్నారు.

● అన్నప్రసాద పథకానికి విరాళం

మహానంది: మహానందిలో నిర్వహిస్తున్న నిత్యాన్నప్రసాద పథకానికి కర్నూలుకు చెందిన శోభనారెడ్డి బుధవారం రూ.10 వేలు విరాళం అందించినట్లు ఆలయ సూపరింటెండెంట్ అంబటి శశిధర్‌రెడ్డి తెలిపారు. మహానందీశ్వరస్వామి దర్శనానికి వచ్చిన ఆమె స్థానిక డొనేషన్ కౌంటర్ వద్ద రూ.పదివేలు విరాళం చెల్లించగా ఆమెకు కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వారి ప్రసాదాలు అందించి అభినందించారు.

● కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఆత్మకూరు: పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఎస్.కె.అబ్దుల్ రహిమాన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి బాలునాయక్‌లకు బుధవారం టీయూసీఐ నాయకులు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో టీయూసీఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వై.ఆశీర్వాదం పాల్గొన్నారు.

● గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వెలుగోడు: గ్రంథాలయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జ్ఞానాన్ని పెంచుకోవాలని జిల్లా గ్రంథాలయ శాఖ కార్యదర్శి ప్రకాష్ సూచించారు. వెలుగోడు శాఖా గ్రంథాలయాన్ని ఆయన బుధవారం తనిఖీ చేశారు. గ్రంథాలయంలో సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను విద్యార్థులు ఉపయోగించుకున్నందుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ శాఖ అధికారిణి సుమలత పాల్గొన్నారు.

ఎల్‌ఐసీ ఏజెంట్ల సంక్షేమమే ధ్యేయం

వెలుగోడు: జీవిత బీమా సంస్థలో పనిచేస్తున్న ఏజెంట్ల సంక్షేమం కోసం కృషి చేస్తామని ఆల్ ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (లియాఫీ) జోనల్ నాయకుడు అబ్దుల్ కరీమ్ అన్నారు. ఆత్మకూరు ఎల్ఐసీ డివిజనల్ కార్యాలయంలో బుధవారం ఏజెంట్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెంట్లను కాపాడుకోవాల్సిన బాధ్యత జీవిత బీమా సంస్థ యాజమాన్యంపై ఉందన్నారు. ఏజెంట్లకు పాత పద్ధతిలోనే కమీషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాలసీదారులకు బోనస్ పెంచాలని, జీఎస్టీ రద్దు చేయాలని, పాలసీల్లో ప్రాథమిక వయసును పెంచాలని, ఏజెంట్లకు గ్రూప్ ఇన్సూరెన్స్ వయసు పెంచాలని కోరారు. సమావేశంలో డివిజన్ నాయకులు నాగిరెడ్డి, లక్ష్మిరెడ్డి, ఎల్ఐసీ ఆత్మకూరు బ్రాంచ్ మేనేజర్ పాండురంగనాయక్, లియాఫి బ్రాంచ్ ప్రెసిడెంట్ స్వామిదాస్, సెక్రటరీ సాయిబాబా, ట్రెజరర్ రాంబాబు పాల్గొన్నారు.

శ్రీశైల దేవస్థానంలో అంతర్గత బదిలీలు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానంలో పలువురు రెగ్యులర్, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను అంతర్గత బదిలీలు చేస్తూ శ్రీశైల దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 95 మందిని ఏకకాలంలో అంతర్గత బదిలీలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఏఈఓలు - ఐదుగురు, సూపరింటెండెంట్‌లు -18 మంది, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు-26, రికార్డు అసిస్టెంట్లు, అటెండర్లు- 14 మందితో పాటు 32 మంది అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ బేసిక్ సిబ్బందిని అంతర్గత బదిలీ చేస్తూ ఈఓ ఉత్తర్వులు జారీ చేశారు. ఓవరాల్ సూపర్‌విజింగ్‌గా డిప్యూటీ కమిషనర్ ఎం.రమణమ్మ, రెవెన్యూ విభాగానికి సహాయ కమిషనర్ చంద్రశేఖరరెడ్డి, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారిగా ఎం.హరిదాసు, గోశాలకు జి.స్వాములు, అకౌంట్స్, పడితరం, శానిటేషన్ విభాగానికి కె.వెంకటేశ్వరరావును బదిలీ చేశారు. పరిపాలన సౌలభ్యం కోసం అంతర్గత బదిలీలు చేసినట్లు ఉత్తర్వులో ఈఓ పేర్కొన్నారు.

● అలరించిన హరికథాగానం



హరికథాగానం వినిపిస్తున్న కళాకారుడు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళావేదికపై కడపకు చెందిన యడవల్లి శ్రీనివాస్ భాగవతార్ వారిచే శివపార్వతుల కల్యాణంపై హరికథాగానం నిర్వహించారు. తబల ఎం.పవన్‌కుమార్, హార్మోనియం సహకారాన్ని వై.శ్రీనివాసరావు అందించారు.

● మహానందిలో తగ్గిన రద్దీ


నిర్మానుష్యంగా ఉన్న ఆలయ ప్రాంగణం

మహానంది: భక్తులతో కిటకిటలాడిన మహానంది ఆలయ ప్రాంగణాలు బుధవారం వెలవెలబోతూ కనిపించాయి. వర్షాల సూచనలతో పాటు పలు చోట్ల వర్షాలు కురుస్తుండటంతో భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గింది. సాయంత్రం ఆలయ పరిసరాల్లోని ఆకాశంలో మేఘాలు మబ్బులు కమ్మి కనిపించాయి.

'వెన్నుపోటు దినం'కు తరలిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు


పడమర ప్రాతకోట నుంచి నందికొట్కూరుకు బయలుదేరుతున్న దృశ్యం


తాటిపాడు నుంచి వెళ్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


వెలుగోడు నుంచి నిరసన ర్యాలీకి బయలుదేరిన వైఎస్సార్‌సీపీ నాయకులు

పాములపాడు: నందికొట్కూరులో బుధవారం చేపట్టిన వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమానికి మండలంలోని వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు తరలి వెళ్లారు. పార్టీ మండల కన్వీనర్ నాగరాజు, సర్పంచు కోట్ల చంద్రారెడ్డి, ఎంపీటీసీ సురేష్, కో ఆప్టెడ్ సభ్యుడు ముర్తుజావలి, పీఏసీ చైర్మన్ మాలిక్, నాయకులు చలమారెడ్డి, రమణారెడ్డి, క్రిష్టారెడ్డి, ప్రభాకర్, అంబయ్య, పుల్లయ్య, కేశవగౌడు, మాబాషా, శేఖర్, స్వామిదాసు నరసింహులులతో పాటు కార్యకర్తలు, అభిమానులు నందికొట్కూరుకు తరలివెళ్లారు.

● పగిద్యాల: మండలంలోని పలు గ్రామాల నుంచి నందికొట్కూరులో నిర్వహించిన వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్‌నాయుడు, మండల అధ్యక్షులు పుల్యాల నాగిరెడ్డి, గ్రామ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో కార్యకర్తలు తరలివెళ్లారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు పాలూరు వెంకటేశ్వర్లు, రమణప్రసాద్, నాగశేనారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు అస్లాంబాషా, సర్పంచ్‌లు పెరుమాళ్ల శేషన్న, పెద్ద ఆంజనేయులు, కాటం రాధమ్మ, ఎంపీటీసీలు కళావతి, శ్యామలమ్మ, బోరెల్లి నారాయణ, పెద్ద స్వాములు, సురేంద్ర, పులేంద్రనాయుడు, మహేష్‌నాయుడు, సగినేల నాగరాజు, శశిగౌడ్, ఉస్మాన్‌బాషా, ఎంసీ బాషా, రసూల్, కుమ్మరి కురుమన్న, అమీర్‌బాషా, అల్లిబాషా పాల్గొన్నారు.

● జూపాడుబంగ్లా: మండలంలోని పలు గ్రామాల నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు నందికొట్కూరుకు తరలివెళ్లారు. వెన్నుపోటు దినంలో పాల్గొనేందుకు ఉత్సాహంగా బలుదేరి వెళ్లారు.

● మహానంది: ఆత్మకూరులో జరిగిన వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమానికి మహానంది మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొమ్మా మహేశ్వర రెడ్డి, జెడ్పీటీసీ కేవీఆర్ మహేశ్వరరెడ్డితోపాటు పలు గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు వెళ్లి ర్యాలీలో పాల్గొన్నారు.

● బండి ఆత్మకూరు: ఆత్మకూరులో చేపట్టిన వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు బారెడ్డి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు రాజంరెడ్డి సుజాతమ్మ, ఇంటెలెక్చువల్ ఫోరమ్ నియోజకవర్గ అధ్యక్షులు ఇటికెలా చిన్న సుబ్బారెడ్డి, ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, వైస్ ఎంపీపీ రాగాల రమణ, మాజీ ఎంపీపీ దేసు వెంకట రామిరెడ్డి, కో ఆప్షన్ మెంబెర్ జమాల్ బాషా, ఎంపీటీసీ మధు శేఖర్, సుంకన్న, సర్పంచ్ రేగటి జగన్మోహన్‌రెడ్డి, నాయకులు కృష్ణ రెడ్డి, వెంకట రెడ్డి, గోపాల్ రెడ్డి, శివ శంకర్, రఘునాథ రెడ్డి తరలివెళ్లారు.

● వెలుగోడు: ఆత్మకూరులో నిర్వహించిన వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమానికి మండలం నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. పార్టీ మండల కార్యదర్శి బోగోలు సుదర్శనం, మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ రెడ్డి, జిల్లా కో ఆప్షన్ నెంబర్ ఇలియాస్ ఖాన్, నాగేశ్వరరెడ్డి, మోహన్ రెడ్డి ఆయా గ్రామాల నాయకులు వెళ్లారు.